మేధో సంపత్తి హక్కులపై అవగాహన

మాట్లాడుతున్న ముఖ్యఅతిథులు

బాసర, ఫిబ్రవరి 28 : బాసర ఆర్జీయూకేటీలో బుధవారం మేధో సంపత్తి హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డైరెక్టర్ సతీశ్‌కుమార్ ప్రారంభించారు. అనంతరం ముఖ్యఅతిథులుగా హాజరైన ప్రొఫెసర్ జీవీ రెడ్డి, విశిష్ట అతిథి ప్రొఫెసర్ కే రాజారాం మాట్లాడారు. విద్యార్థి ఆలోచనల విధానం గురించి ఉదాహరణ పూర్వకంగా తెలియజేశారు. మేధో సంపత్తి హక్కుల వివిధ రూపాలైన పేటెంట్లు, కాపీరైట్స్, ట్రేడ్ సిక్రెట్స్, జియోగ్రాఫికల్ ఇండికేషన్, ఇండస్ట్రియల్ డిజైన్, ట్రేడ్ మార్కుల ద్వారా ఐపీ చట్టంలో ఎలా రక్షించబడుతుందో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐపీఆర్ సెల్ నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎస్ విఠల్, సృజన, వివిధ విభాగాధిపతులున్నారు.

పాల్గొన్న విద్యార్థులు

ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక

చైర్మన్, వైస్ చైర్మన్‌ను సత్కరిస్తున్న కౌన్సిలర్లు

ఖానాపూర్, ఫిబ్రవరి 28 : ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలో ఉత్కంఠ నెలకొన్నది. జడ్పీ సీఈవో ఐ గోవింద్ ప్రిసైడింగ్ అధికారి ఆధ్వర్యంలో బుధవారం ఎన్నిక జరిగింది. చైర్మన్ ఎన్నికకు ఎక్స్ అఫీషియోగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పాల్గొనగా, 8 మంది కౌన్సిలర్లు మద్దతు పలికారు. దీంతో 11వ వార్డు కౌన్సిలర్ రాజురా సత్యం చైర్మన్‌గా, ఒకటో వార్డు కౌన్సిలర్ కావాలి సంతోష్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైనట్లు ప్రిసైడింగ్ అధికారి ప్రకటించారు. కాగా, ఖానాపూర్ సీఐ మోహన్, ఎస్ఐ లింబాద్రి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జన్నారపు విజయలక్ష్మి, నాయిని స్రవంతి, పరిమి లత, అఫ్రీనాబేగం, కిశోర్‌నాయక్, తొంటి శ్రీనివాస్, ఫౌజియా బేగం, కమిషనర్ మనోహర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సచిన్ భావుసాతే జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేస్తున్న అన్నా భావుసాతే క్రాంతి సేవా ఫోర్స్ నాయకులు

భైంసా, ఫిబ్రవరి 28 : అన్నభావు సాతే మనువడు సచిన్ భావుసాటే జన్మదిన వేడుకలను బుధవారం పట్టణంలోని అన్నాభావు సాటే క్రాంతి సేవా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో ఆ సేవా ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఉత్తం బాలేరావు, ఉపాధ్యక్షులు గణపతి, సురేఖాబాయి, ద్రుపతిబాయి, సాయినాథ్, పూజారి లక్ష్మణ్, కొత్తూర్ శంకర్, లక్ష్మణ్ ఉన్నారు.

భైంసా : అల్ఫోర్స్ పాఠశాలలో ప్రయోగాలు చేస్తున్న విద్యార్థినులు

భైంసా : వేదం పాఠశాలలో పాల్గొన్న విద్యార్థులు

భైంసాటౌన్ : మీర్జాపూర్ పాఠశాలలో..

విజ్ఞానం పెంచుకోవాలి

- విద్యార్థులు సైన్స్‌పై ఆసక్తి కలిగి ఉండాలి
- నిత్య జీవితంలో ఎన్నో ఉపయోగాలు
- సీవీ రామన్ సేవలకు గుర్తుగా సైన్స్ డే
- ఆయా స్కూళ్లలో ఉపాధ్యాయులు
- జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఘనంగా సైన్స్ డే వేడుకలు

విద్యార్థులు విజ్ఞానం పెంచుకోవాలని, సైన్స్‌పై ఆసక్తి కలిగి ఉండాలని ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు సూచించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో బుధవారం సైన్స్‌డే వేడుకలు నిర్వహించారు. సర్ సీవీ రామన్ చిత్రపటాలకు ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. ఈ ప్రపంచాన్ని శాసిస్తున్నది, నడిపిస్తున్నది సైన్స్ మాత్రమేనని, సర్ సీవీ రామన్ సేవలకు గుర్తుగా ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్‌డే నిర్వహించుకుంటున్నట్లు పేర్కొన్నారు.

మామడలో డీఈవో..

మామడ, ఫిబ్రవరి 28 : మండలంలోని పొన్కల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో వేడుకలకు డీఈవో రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు సైన్స్‌పై ఆసక్తి పెంపొందించేందుకు, వారిలో సృజనాత్మకతను తీసేందుకు పరికరాలను తయారు చేసి వాటి ఉపయోగల గురించి చక్కగా వివరించారు. కొరిటికల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు. ఎంపీడీవో సుశీల్‌రెడ్డి, డీఎస్‌వో వినోద్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు అరవింద్‌కుమార్, వెంకట రమణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణారెడ్డి, న్యూసాంగ్వీ కేజీబీవీ ప్రిన్సిపాల్ జ్యోతి, స్థానిక నాయకులు సల్కం శేఖర్, జీ గంగన్న, అడెల్లు తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 28 : పట్టణంలోని మంజులాపూర్ ఉన్నత పాఠశాల, మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో నిర్వహించిన వేడుకలకు డీఈవో రవీందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా సైన్స్ అధికారి వినోద్ కుమార్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వేడుకలకు డీఎంహెచ్‌వో ధన్‌రాజ్ హాజరై, సైన్స్ ప్రాముఖ్యతను వివరించారు.

నిర్మల్‌లో..

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 28 : నిర్మల్ పట్టణంలోని బుధవార్‌పేట్ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నరేశ్‌కుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. శాంతినగర్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకులంలో విద్యార్థులు ప్రదర్శనను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం మోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సోన్‌లో..

సోన్, ఫిబ్రవరి 28 : సోన్, నిర్మల్ మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాఫ్రాపూర్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సైన్స్ ప్రాధాన్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చిట్యాల్ పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు పరమేశ్వర్, ఉపాధ్యాయులు నర్సయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

మామడ : విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి రవీందర్‌రెడ్డి


కుంటాల : పెంచికల్‌పాడ్‌లో సీవీ రామన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, నాయకులు

కుంటాలలో..

కుంటాల, ఫిబ్రవరి 28 : కుంటాల మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సైన్స్ డే నిర్వహించారు. పెంచికల్‌పాడ్ పాఠశాలలో సీవీరామన్ చిత్రపటానికి ఎస్ఐ రజనీకాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఎస్ఐ సూచించారు. ఈ కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ మాలేగాం శ్రీనివాస్ రెడ్డి, నరేశ్ కడారి, గ్రామస్తులు చంద్రకాంత్, శంకర్, శ్యాంరావు, యోగేశ్, కరుణాకర్, దిగంబర్ పాల్గొన్నారు.

భైంసాలో..

భైంసా, ఫిబ్రవరి 28 : పట్టణంలోని అల్ఫోర్స్, వేదం, వికాస్, సర్వేశ్వర, వాసవి, శ్రీ సరస్వతీ శిశు మందిర్ గుజిరి గల్లి, శ్రీ సరస్వతీ శిశు మందిర్ సుభద్ర వాటిక, మైనార్టీ గురుకుల పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, గంగాధర్, రఘునాథ్ చారి, కునాల్, మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎం జబ్బార్, ఉపాధ్యాయులు గంధం సాయినాథ్, సలావుద్దీన్, నజ్నీన్ తబస్సుమ్, అల్ఫోర్స్ పాఠశాల డైరెక్టర్ నరేంధర్ తదితరులు పాల్గొన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ నాగమణి, ఉపాధ్యాయులు వేణు, లక్ష్మణ్, సందీప్, శ్రీనివాస్, నరేశ్, మల్లేశ్, సాగర్ పాల్గొన్నారు.

భైంసాటౌన్, ఫిబ్రవరి 28 : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లికార్జున్, కడారి ధశరథ్, సత్యనారాయణ, శ్రీనివాస్, కృష్ణారావు, సతీశ్, సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు.

ఖానాపూర్‌లో..

ఖానాపూర్ రూరల్, ఫిబ్రవరి 28 : పట్టణంతో పాటు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ సైన్స్ డే, ఫుడ్ ఫెస్టివల్‌ను ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎస్సీ పాఠశాలలో విద్యార్థులు చేసిన ప్రయోగాలను చూసి తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్, రమేశ్, ఉపాధ్యాయులు ప్రసాద్, సంగీత, శ్రీదేవి, అంబటి గంగన్న, చంద్రవాస్, కరాటే మాస్టార్ మనోహర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

దస్తురాబాద్‌లో..

దస్తురాబాద్, ఫిబ్రవరి 28 : దస్తురాబాద్ జడ్పీ ఉన్నత, గొడిసేర్యాల ప్రాథమికోన్నత, కేజీబీవీ పాఠశాలల్లో సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు 72 ప్రాజెక్టులను తయారు చేసి, ఉపాధ్యాయుల కు వివరించారు. అలాగే విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం గంగాధర్, ఎస్‌వో తిరుమల, ఉపాధ్యాయులు రవీందర్, కోటేశ్, శోభన్, మహేశ్, శ్రీనివాస్, నరేశ్, నవీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈవీఎంల తనిఖీ

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 28 : కలెక్టరేట్‌లోని ఈవీఎం గోదాముల్లో రెండో దశ ఈవీఎంల తనిఖీ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఈవీఎంలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల కోసం 1564 బ్యాలెట్లు, 1067 కంట్రోల్ యూనిట్లు, 1322 వీవీప్యాట్స్ తనిఖీ చేసినట్లు చెప్పారు. తనిఖీ చేసిన ఈవీఎంలను గోదాముల్లో భద్రపర్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాస్, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ 'గృహ జ్యోతి'

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 28 : ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి 1 నుంచి జిల్లాలో అర్హులైన విద్యుత్ వినియోగదారులందరికీ గృహ జ్యోతి పథకాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా విద్యుత్‌శాఖ అధికారి జయంత్‌రావుచౌహాన్ తెలిపారు. నిర్మల్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం 200 యూనిట్ల విద్యుత్ వినియోగించుకుంటున్న వారందరికీ మార్చి 1 నుంచి ఉచిత కరెంటు సరఫరాను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే జిల్లాలో ప్రజాపాలనలో భాగంగా దరఖాస్తు చేసుకున్నారని, క్షేత్రస్థాయిలో సర్వే చేసి, అర్హులను ఎంపిక చేసినట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకోని వారికి మరోసారి అవకాశం కల్పిస్తామన్నారు.

డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ

లోకేశ్వరం, ఫిబ్రవరి 28 : లోకేశ్వరం మండలం అబ్దుల్లాపూర్‌లో ఉపాధి హామీ నిధులు రూ.3.50 లక్షలతో బుధవారం డ్రైనేజీ నిర్మాణానికి నాయకులు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ చైర్మన్ దడిగే ముత్యం, క్యాషియర్ కొట్టల రమణారెడ్డి, లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ నరేంధర్ రెడ్డి, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దడిగే భోజన్న, గ్రామ కమిటీ సభ్యులు జడల భోజన్న, ఎస్ రాజు, గంటగారి రంగారెడ్డి, ఓమని జగ్గన్న, గొల్ల ఆనంద్, గ్రామ కమిటీ సభ్యులు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కౌన్సిలర్లపై చర్యలు తీసుకోవాలి

ఖానాపూర్, ఫిబ్రవరి 28 : విప్ జారీ చేసినప్పటికీ కాంగ్రెస్‌కు మద్దతు తెలిపిన కౌన్సిలర్లపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అశిష్ సెంగ్వాన్‌కు బుధవారం బీఆర్ఎస్ ఖానాపూర్ నాయకులు ఫిర్యాదు చేశారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు వ్యతిరేకంగా వ్యవహరించారని ఫిర్యాదు చేసినట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు రాజగంగన్న, నాయకులు ప్రదీప్, శ్రావన్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పార్లమెంట్‌స్థాయి సన్నాహక సమావేశం

నిర్మల్ టౌన్/భైంసా, ఫిబ్రవరి 28 : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం పార్లమెంట్ స్థాయి సన్నాహక సమావేశం ఉంటుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంజుకుమార్ రెడ్డి, ముథోల్ అసెంబ్లీ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి హాజరవుతారని మండలాధ్యక్షుడు, నాయకులు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు ప్రజా ప్రతినిధులు హాజరవ్వాలని కోరారు.

ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు పాటించాలి

- ఆర్టీవో దుర్గా ప్రసాద్

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 28 : రోడ్డు ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు పాటించాలని ఆర్టీవో దుర్గాప్రసాద్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీవో కార్యాలయంలో బుధవారం రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. నెల పాటు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను నిర్వహించామని, వాహనదారులు నిత్యం రోడ్డు భద్రత పాటిస్తూ వాహనాలను నడుపాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడుపడంతో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, దీంతో అనేక కుటుంబాలు వీధిన పడుతున్నాయని తెలిపారు.

ఉపాధ్యక్షుడిగా నాగయ్య

సోన్, ఫిబ్రవరి 28 : సోన్ మండల ఉపాధ్యక్షుడిగా వెల్మల్ బొప్పారం ఎంపీటీసీ నాగయ్య ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా ఉన్న నరేశ్ అనారోగ్యంతో మృతి చెందగా, బుధవారం ఎంపీపీ కార్యాలయంలో ఎన్నికను నిర్వహించారు. మెజార్టీ సభ్యుల ఆమోదంతో నాగయ్య ఎంపికైనట్లు ఎన్నికల అధికారి సురేశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బర్ల మానస హరీశ్‌రెడ్డి, గంగారెడ్డి, రాజేశ్వర్, తదితరులున్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం

బాసర, ఫిబ్రవరి 28 : మండలంలోని కౌట గ్రామ శివారులోని లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం వద్ద ఉన్న 25 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను దుండగులు ధ్వంసం చేశారు. అందులోని రాగి తీగను ఎత్తుకెళ్లారు. బుధవారం అటుగా వెళ్లిన పశువుల కాపరులు గమనించి, చోరీ అయినట్లు గుర్తించారు. వారి ద్వారా రైతులు విషయం తెలుసుకొని, విద్యుత్ శాఖా అధికారులకు సమాచారం అందించారు. అయినా అధికారులు పట్టించుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పరిధిలోని పొలాలకు నీటి సరఫరా పూర్తిగా నిలిచి పోయిందని బాధపడుతున్నారు.

సారంగాపూర్ ఎంపీపీగా సవితాబాయి

సారంగాపూర్, ఫిబ్రవరి 28 : సారంగాపూర్ ఎంపీపీగా ఆడే సవితబాయి ఎన్నికయ్యారు. ఎంపీడీవో సమావేశ మందిరంలో బుదవారం నిర్వహించిన ఎన్నికలో 13 మంది ఎంపీటీసీలు పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీలు 8, కాంగ్రెస్ ఎంపీటీసీలు ఐదుగురు ఉన్నారు. అడెల్లి ఎంపీటీసీ అడే సవితాబాయి ఎంపీపీ కోసం కౌట్ల(బీ) ఎంపీటీసీ అట్ల మహిపాల్ రెడ్డి బలపర్చగా, చించోలి(బీ) వెంకట్‌రమణారెడ్డి ప్రతిపాదించారు. మల్లక్‌చించోలి ఎంపీటీసీ ఎగ్గం సరితను ఎంపీపీ కోసం హన్మాన్‌తండా ఎంపీటీసీ రాథోడ్ రాజు ప్రతిపాదించగా, తాండ్ర(జీ) ఎంపీటీసీ మేకల లక్ష్మణ్ బలపర్చారు. ఆడే సవితబాయికి ఏడుగురు ఎంపీటీసీలు చేతులు ఎత్తగా, ఎగ్గం సరితకు ఆరుగురు ఎంపీటీసీలు చేతులు ఎత్తారు. దీంతో ఆడే సవితబాయి (బీఆర్ఎస్) ఎంపీపీగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి క్రాంతికుమార్ తెలిపారు. అనంతరం సవితాబాయికి నియామక పత్రాన్ని అందజేసి, ప్రమాణ స్వీకారం చేయించారు. నాయకులు శాలువాలతో సన్మానించారు. ఎంపీడీవో లక్ష్మీకాంత్‌రావు, ఎంపీవో తిరుపతిరెడ్డి, పీఆర్‌జేఈ శరత్, సూపరింటెండెంట్ శ్యామ్‌సుందర్‌రెడ్డి పాల్గొన్నారు. కాగా, ఎంపీపీ ఆడే సవితబాయి విజయం సాధించిన అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరారు. డీసీసీబీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319447-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

ఖానాపూర్ రూరల్ : తయారు చేసిన ప్రాజెక్టులతో విద్యార్థులు

దస్తురాబాద్ : జడ్పీ ఉన్నత పాఠశాలలో..

నిర్మల్ టౌన్ : సైన్స్ దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

భైంసా : పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులు

భైంసా, ఫిబ్రవరి 28 : పట్టణంలో బుధవారం నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిమిషం నిబంధనతో ఆలస్యంగా వచ్చిన నలుగురు విద్యార్థులను పరీక్షా కేంద్రంలోని అనుమతించలేదు. భైంసాలో మొత్తం 3 సెంటర్లు ఉండగా, మొత్తం 1061 మంది విద్యార్థులకు గాను 981 మంది హాజరయ్యారు. 80 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

దస్తురాబాద్, ఫిబ్రవరి 28 : మండల కేంద్రంలోని కేజీబీవీ నుంచి ప్రథమ సంవత్సర విద్యార్థులు 63 పరీక్షకు హాజరైనట్లు ఒక విద్యార్థి గైర్హాజరైనట్లు ఎస్ తిరుమతి తెలిపారు.

జయప్రదం చేయండి

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 28 : ఖమ్మం జిల్లాలో మార్చి 3 నుంచి 5వ తేదీ వరకు జరిగే సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి రాజన్న పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని భగత్‌సింగ్ భవనంలో బుధవారం మహాసభల పోస్టర్లను విడుదల చేశారు. నాయకులు రాంలక్ష్మణ్, గంగామణి, సరోజ, సంధ్యా, రూప, పోసాని తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషిచేస్తాం

దస్తురాబాద్, ఫిబ్రవరి 28 : విద్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీలో రూ.85 లక్షలతో అదనపు తరగతి గదులు, సైన్స్ ల్యాబ్‌ల నిర్మాణానికి బుధవారం ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలోని సమస్యలను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఎస్‌వో తిరుమల, విద్యార్థులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు ఆయన స్పందిస్తూ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అక్కడి నుంచి ఎమ్మెల్యే జడ్పీ ఉన్నత పాఠశాలకు వెళ్లారు. నూతనంగా నిర్మించిన భవనానికి కలర్ వేయలేదని, హెచ్ఎం గంగాధర్, ఉపాధ్యాయులు ఆయనకు వివరించారు. ఎమ్మెల్యే నిధులతో కలర్ వేయిస్తానని తెలిపారు. అనంతరం తహసీల్ కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సింగరి కిషన్, వైస్ ఎంపీపీ భూక్యా రాజు నాయక్, డీవో గంగాధర్ గౌడ్, తహసీల్దార్ సర్పరాజ్ నవాజ్, డీటీ యాదవరావు, ఎంపీడీవో రమేశ్, తుకారాం, ఆర్ఐ గంగన్న, హెచ్ఎం గంగాధర్, ఎస్‌వో తిరుమల, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దుర్గం మల్లేశ్, నాయకులు గోపాల్, రమేశ్ రావు, నరేశ్, నాగన్న, శ్రీనివాస్, దశరథ్, కొమురవెల్లి, రాజేందర్, సత్తన్న, రంజిత్, వెంకటేశ్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దస్తురాబాద్ : కేజీబీవీలో అదనపు గదుల నిర్మాణానికి భూమి చేస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ..

ఖానాపూర్ రూరల్, ఫిబ్రవరి 28 : ఖానాపూర్ తహసీల్ కార్యాలయంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 79 మందికి చెక్కులను అందజేశారు. మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, వైస్ చైర్మన్ కావలి సంతోష్, అమానుల్లా ఖాన్, కుర్మ శ్రీనివాస్, నిమ్మల రమేశ్, మజీత్, చిన్నం రవి, జన్నారం శంకర్, ముషీర్, తహసీల్దార్ శివరాజ్ పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు..

కుంటాల, ఫిబ్రవరి 28 : శ్రీ శివ పంచాయతన మహాదేవ స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ బుధవారం పెంచికల్‌పాడ్‌లో అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితుడు సంజయ్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం 3 గంటల నుంచి ప్రారంభమైన దృక్‌బలి, దిక్‌బలి, పూర్ణాహుతి, కలశ ఉద్వాసన, కుంభ సంప్రోక్షణ, స్వామివారి దర్శనం, శాంతి కళ్యాణం, మహా నైవేద్యం, హారతి, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలతో ముగిసింది. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. భక్తుడు చంద్రకాంత్ రూ.2 లక్షలతో విగ్రహాలకు విరాళం ఇవ్వగా, కడారి నరేశ్ రూ.50 వేలు, మురళీమోహన్ రూ.50 వేలు, తూర్పాటి వెంకటేశ్ రూ.35 వేలు, గ్రామస్తుల చందాలతో గుడి నిర్మాణం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సమితి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాజరాజేశ్వర స్వామి..

ఖానాపూర్ రూరల్, ఫిబ్రవరి 23 : మస్కాపూర్‌లో రాజరాజేశ్వర విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం వైభవంగా సాగింది. బుధవారం ధ్వజ స్థంభాన్ని ప్రతిష్ఠాపన, శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. నిమ్మగడ్డ సందీప్ శర్మ, మున్నా ఆధ్వరంలో ప్రత్యేక పూజలు చేశారు. మాజీ సర్పంచ్ నాగమ్మ, చిలుకూరి మల్లయ